
అల్మాస్‌గూడలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే సబితారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధి లోని అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని వినాయకహిల్స్‌లో గల భవానీ రామలింగే శ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆలయం ఎదుట ధ్వజ స్తంభం సైతం శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి తన కుమారుడు కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, సంరెడ్డి స్వప్నావెంకట్ రెడ్డి, ముత్యాల లలితాకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యురాలు ఇసమైఖ్య జ్యోతీఅశోక్, ఆలయ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.


పనుల వివరాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధి : ఎమ్మెల్యే

సైదాబాద్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రణాళికాబద్ధంగా నియోజకవ ర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు యాఖత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఐఎస్‌సదన్ డివిజన్ గవర్నమెంట్ ప్రెస్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, కాల నీవాసులతో స్థానిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు దేవేందర్, విజయ్‌కుమార్, జితేందర్‌రెడ్డి, వెంకటే శ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎల్బీనగర్ ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్, ఎస్‌ఐలు

వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలి

- ఎల్బీనగర్ ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్

కొత్తపేట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలని ఎల్బీనగర్ ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ కోరారు. దివ్య దిశ సంస్థ వారు వెట్టిచాకిరీ వ్యవస్థను నిర్మూలిద్దాం అనే నినాదంతో రూపొందిం చిన పోస్టర్‌ను బుధవారం ఎల్బీనగర్ పీఎస్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఈ చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల న్నారు. బాలబాలికలతో పనిచేయిస్తూ, వారి బాల్యాన్ని హరిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాల, బాలికలు హింసకు, దోపి డీకి గురికాకుండా సంరక్షణకు ప్రతిఒక్కరూ తగిన విధంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో దివ్యదిశ కోఆర్డినేటర్ శంకర్, ఫీల్డ్ వర్కర్ సీమ, ఎస్‌ఐలు నర్సయ్య, మల్లయ్య, శేఖర్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.



పార్కును అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పార్కును ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలి

- పలు కాలనీలవాసులతో కలిసి బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

హయత్‌నగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లోని కమర్షియల్ ట్యాక్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీలో గత సంవత్సరం జీహెచ్‌ఎంసీ అధికారులు జైహింద్ పేరుతో పబ్లిక్ పార్కును నిర్మించారు. నిర్మా ణం కూడా పూర్తి అయింది. కానీ పార్కును ప్రారంభించకపోవడంతో అధికా రులు పార్కుకు తాళం వేసి ఉంచారు. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన పార్కు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో కొన్ని రోజులుగా కమర్షియల్ ట్యాక్స్‌కా లనీ, బ్లడ్ బ్యాంక్‌కాలనీ, గ్రీన్‌వుడ్‌కాలనీ, వాసవీకాలనీవాసులు పార్కును అందు బాటులోకి తీసుకురావాలని కోరినా పట్టించుకోవడం లేదు. దీంతో బుధవారం మా జీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్య క్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేష్, మల్లీశ్వరీరెడ్డి, కరు ణాకర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు సింగం వెంకటేశ్వర్లు, నర్సింహా రెడ్డి, గణేష్‌రెడ్డి, రవితో పాటు పలువురు కాలనీవాసులు తాళం వేసి ఉన్న పార్కు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వెంటనే రాజకీయాలకు అతీతంగా పార్కును అందుబాటులోకి తీసుకురావాలని నినాదాలు చేశారు.


కర్మన్‌ఘాట్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


బాలాపూర్ శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, మాజీ మేయర్ పారిజాతారెడ్డి


అనాజ్‌పూర్ శివాలయంలో స్వామిని దర్శించు కుంటున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి


వీరన్నగుట్ట శివాలయంలో అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి దంపతులు

శంభో శివ శంభో..

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు • ఆలయాల్లో కిటకిటలాడిన భక్తులు

జోన్ బృందం: మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజామున 2గంటల నుంచి భక్తులు తండోపతండాలుగా శివాల యాలకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దిల్‌సు ఖ్‌నగర్ శివాలయం, ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, హయత్‌నగర్‌లోని రామలిం గేశ్వరస్వామి, శాంతినగర్‌లోని సోమేశ్వర ఆలయం, కంఠమహేశ్వరస్వామి ఆలయం, వీరన్నగుట్టలోని భద్రకాళీ రామలింగేశ్వరస్వామి ఆలయం, బడంగ్‌పేట్ కార్పొరేషన్ లోని బాలాపూర్‌లో గల మహదేవ్‌జీస్వామి ఆలయం, బడంగ్‌పేట్‌లోని కాశీబుగ్గ శివాలయం, స్నేహపురికాలనీలోని గోదాసమేత పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయం, కవాడిపల్లిలోని కోదండరామచంద్రస్వామి ఆలయం, అబ్దుల్లాపూర్‌మెట్ లోని కామాక్షీపీఠం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చంపాపేట డివిజన్ కర్మ న్‌ఘాట్‌లోని శివాలయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. హనుమాన్ ఆలయంలోని విశ్వనాథస్వామి, నాగేశ్వరస్వామి, స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


సరూర్‌నగర్‌లోని అతిపురాతనమైన శివాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


దిల్‌సుఖ్‌నగర్‌లో జాతీయ రహదారి పక్కన భక్తుల క్యూ


శివగంగాకాలనీలోని సదాశివేశ్వరాలయంలో పూజల్లో కార్పొరేటర్ పవన్‌కుమార్


సరూర్‌నగర్‌లోని శివాలయంలో భక్తులకు దర్శనమిచ్చిన విశ్వరూప శివ లింగం


ఐఎస్‌సదన్ శివాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ


అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి దంపతులు


కొత్తపేట చౌరస్తాలోని భవానీ మందిరంలో శివలింగానికి పాలతో అభిషేకం చేస్తున్న భక్తులు


గడ్డిఅన్నారంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ నరేష్, కమిటీ చైర్మన్ లింగాల బస్వరాజ్‌గౌడ్


కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ ఈఓ లావణ్య, అర్చకులు


నాగోల్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ శ్రీనివాస్‌గుప్తా

బీసీ హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తా

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ బిడ్డల భవిష్యత్ బాగుండడానికే అని, కానీ బీసీ సంక్షేమ హాస్టల్లో అధ్వాన పరిస్థితి చూస్తే బాధే స్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్ అన్నారు. వనస్థలిపురం సుష్మాచౌర స్తాలోని బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మధు యాష్కీగౌడ్ ను విద్యార్థులు కోరిన నేపథ్యంలో ఆయన ఆ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సంద ర్భంగా హాస్టల్లో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య లను స్వయంగా తెలుసుకుని చలించిపోయారు. అనంతరం మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడింది, తెలంగాణ తీసుకవ చ్చింది బిడ్డల భవిష్యత్ బాగుండడానికే అన్నారు. బీసీ హాస్టల్స్ విద్యార్థులు 5ఏళ్లుగా కనీస సదుపా యాలు లేక ఇబ్బందులు పడడం ఆవేదన కలిగి స్తుందన్నారు. ప్రభుత్వంతో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఇప్పటికే బీసీ వెల్ఫేర్ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువు లకు ఆటంకం అవుతున్న నేపథ్యంలో మధు యాష్కీ ఫౌండేషన్ ద్వారా 48గంటల్లో విద్యార్థు లకు ఫ్యాన్లు, లైట్లు తదితర అత్యవసర వస్తువు లను అందిస్తానని హామీ ఇచ్చారు. మిగతా సదు పాయాలను కూడా ప్రభుత్వం ద్వారా ఏ ర్పాటు చేయిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో హస్తినాపు రం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్, కాంగ్రెస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్‌గౌడ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దాము మహేందర్‌యా దవ్, కొండోజు శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బీసీ సంక్షేమ హాస్టల్‌లోని ఆహారాన్ని పరిశీలిస్తున్న మధుయాష్కీగౌడ్


విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న శ్రీరాములుయాదవ్

'కొండా' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- బీజేపీ రాష్ట్ర నేత శ్రీరాములుయాదవ్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌం డేషన్ సేవలు అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరా ములుయాదవ్ అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజును పుర స్కరించుకుని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో, శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో గత విద్యా సంవత్సరంలో పదో తరగతి లో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులకు(ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున మొత్తం తొమ్మిది మందికి) స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. నాదర్‌గుల్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందెల శ్రీరాములు పాల్గొని విద్యార్థులకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ క్లస్టర్-1,2 అధ్య క్షులు ఆర్.రామకృష్ణారెడ్డి, ఆర్.వీరకర్ణారెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకుడు నడి కుడ యాదగిరి, పార్టీ నాయకులు ఏనుగు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, జి.ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, పెత్తుల్ల పుల్లారెడ్డి, రేసు నర్సింహా రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, ప్రకాశ్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యభిచారులను పట్టుకుంది ఎక్కడ.. చూపించేది ఎక్కడ..

చాదర్‌ఘాట్ మూసానగర్ బస్తీవాసుల ఆందోళన

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): నగర శివారు ప్రాంతాల్లో ఎక్కడెక్కడో వ్యభిచారం నిర్వహిస్తున్న వారిని పట్టుకుని చాద ర్‌ఘాట్ మూసానగర్ బస్తీలో పట్టుకున్నట్లుగా పోలీసులు తెలపడం వెనుక ఉన్న దురుద్దేశం ఏంటని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. సోమవారం చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసానగర్ బస్తీలో అంతర్జాతీయ వ్యభిచార ముఠాను చాదర్‌ఘాట్ పోలీసులు, సైత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు డెకాయి ఆపరేషన్‌తో పట్టుకున్నట్లుగా ప్రక టించిన విషయం తెలిసిందే. చాదర్‌ఘాట్ మూసానగర్ బస్తీలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తి అంతర్జాతీయ ముఠాతో కలిసి వ్యభిచార గృహం నిర్వహిస్తుండగా పట్టుకున్నట్లు చాదర్‌ఘాట్ పోలీసులు సృష్టిం చిన తీరుపై బస్తీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దురుద్దేశంతోనే ఇలా వ్యవహరించారని, ఎక్కడో వ్యభిచారం నిర్వహి స్తున్న వ్యక్తులను పట్టుకుని 5వాహనాల్లో వారిని చాదర్‌ఘాట్ మూసా నగర్ బస్తీలో తాళం వేసి ఉన్న ఇంటికి వచ్చి తాళాలు పగులగొట్టి అందులో వ్యభిచారంలో పట్టుబడ్డ 11 మందిని పంపించి ఇక్కడే వీరంద రిని పట్టుకున్నట్లుగా మీడియాకు చూపించడం ఏమిటని ఆజంపుర డివి జన్ ఎంఐఎం నాయకుడు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇక్కడి వీడియో వైరల్ కావడంతో బస్తీవాసులు తీవ్ర మనస్తాపానికి గురయ్యా రని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి యువతపై చెడు ముద్ర పడుతుందని ఆయన వాపోయారు. పోలీసుల తీరుపై మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని బస్తీవాసులు తెలిపారు.


మాట్లాడుతున్న ఎంఐఎం నాయకుడు షేక్ మోహీయుద్దీన్ అబ్రార్

ఆటో బోల్తా.. యువకుడి మృతి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఓ యువకుడు మృతిచెందగా.. మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాపయ్యగూడ సమీపంలో జరిగిన ప్రమాద వివరాలు.. కవాడిపల్లికి చెందిన కండే శివశంకర్‌గౌడ్(25) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. మహాశివరాత్రి కావడంతో బుధవారం త్వరగా విధులు ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తుండగా పాపయ్యగూడ మలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. దీంతో శివశంకర్‌గౌడ్ తలకు బల మైన గాయాలయ్యాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న శ్రీను అనే యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ఆమనగల్లు : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో వ్యక్తి తీ వ్రంగా గాయపడ్డాడు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని కాటన్ మిల్ సమీపంలో హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన జగదీశ్ కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి కల్వకుర్తి నుంచి హైద రాబాద్ వెళ్తున్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలో ని హైదరాబాద్ రోడ్డులో కారుకు చార్జింగ్ పాయింట్ వద్ద కారును నిలిపారు. కారులో ఉన్న జయమ్మ(67) కాలకృత్యాలు తీర్చుకోవడానికి రోడ్డుదాటుతుండగా ఎదురుగా హైదరాబాద్ నుంచి బైక్‌పై వస్తున్న ఎండీ అసీమ్ జయమ్మను వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమా దంలో జయమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు భర్త జగదీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

వనస్థలిపురం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మియాపూర్‌కు చెం దిన సయ్యద్ ఇస్మాయిల్(48), ముషీరాబాద్‌కు చెందిన గౌస్(40)లు ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరు రాంనగర్‌లో పండ్ల వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. కాగా బుధవారం ఉదయం వీరిద్దరితో పాటు గౌస్ కొడుకు సులే మాన్(15) తమ ఆటో(టిఎస్09యూసి1392)లో బాటసింగారం పండ్ల మార్కెట్ నుంచి పండ్లు కొనుగోలు చేసుకుని తిరిగి రాంనగర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో వనస్థలిపురం ప్రాగ్మా హాస్పటల్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి గుర్తుతెలి యని వాహనం వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇస్మాయిల్, గౌస్‌లకు తీవ్రగా యాలు కాగా సులేమాన్‌కు స్వల్పగాయాలైనాయి. గాయపడిన వారిని ఉస్మాని యా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇస్మాయిల్, గౌస్‌లు మృతిచెం దారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బతుకుదెరువు కోసం వచ్చి చోరీలు

- జైలుకెళ్లొచ్చినా మారని తీరు
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- 57 గ్రాముల బంగారం స్వాధీనం



హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్ర జ్యోతి): మెరుగు పెడతామంటూ మహిళల దృష్టిమరల్చి బంగారం అపహరించిన ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన మహ్మద్ సత్తార్ ఆలీ, ఉత్తర బెంగాల్‌కు చెందిన మహ్మద్ అమీర్, ఎండీ రియాజ్ మాలిక్ బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చారు. బంగారు నగలు, వెండి వస్తువులకు పాలిష్ (మెరుగు పెట్టడం) చేసే పని చేసేవారు. సంపాదన సరిపోకపోవడంతో కాలనీలు, శివారు ప్రాంతాల్లో తిరుగుతూ బంగారు నగలకు మెరుగు పెట్టే దందాకు తెరతీశారు. మెరుగు పెట్టడానికి బంగారు నగలు ఇచ్చిన మహిళల దృష్టి మరల్చి నగలు కాజేసి ఉడా యించే వారు. 2018లో మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నేరచరిత్రను పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సొంత రాష్ట్రాలకు వెళ్లిపో యారు. గత ఏడాది తిరిగి నగరానికి వచ్చారు. ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో, కోరుట్ల, మెట్ పల్లి ప్రాంతాల్లో తిరుగుతూ బంగారు ఆభరణా లకు మెరుగు పెడతామంటూ నమ్మించి బంగా రంతో ఉడాయించారు. సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, ఛత్రి నాక పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 57 గ్రాముల బంగారం, 3 ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

కంపెనీలో రూ.80లక్షల నష్టానికి కారణమైన

నలుగురు మాజీ ఉద్యోగులు

- ఇద్దరు అరెస్టు, పరారీలో ఇద్దరు


విఠల్‌రాంజీ హోండాలె

కొత్తపేట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పీఎస్ పరిధిలోని బైరామల్‌గూడలో గల హన్విక ఆర్గానిక్ ఇన్నొవేషన్స్ ప్రై.లి. కంపెనీకి చెందిన రూ.80లక్షల నిధులు, స్టాక్ దుర్వినియోగం సహా నష్టానికి కారణమైన నలుగురు మాజీ ఉద్యోగుల్లో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి, వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు, చెందిన విఠల్‌రాంజీ హోండాలె (35), శివాజీ పర సరామ్ బింగాలె(32) బైరా మల్‌గూడలో గల హన్విక ఆర్గానిక్ ఇన్నొవేషన్స్ ప్రై.లి. కంపెనీలో జోనల్ మేనేజర్లుగా, వేర్ హౌస్ ఇన్ చార్జీలుగా పనిచేసేవారు. వారు, మరో ఇద్దరూ ఆ కంపెనీలో ఉద్యోగం మానేసి, మిసర్స్ దాన్వీ అగ్రిటెక్ ప్రై.లి ఫర్మ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. వారు హన్విక ఆర్గానిక్ ఇన్నొవేషన్స్ ప్రై.లి. కంపెనీ నిధులను, స్టాక్‌నూ అనధికారి కంగా తమ ఫర్మ్‌కు మళ్లించారు. ఈ విషయం గుర్తించిన హన్విక ఆర్గానిక్ ఇన్నొవేషన్స్ ప్రై.లి. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బీ.నాగేశ్వర్‌రావు ఆ నలుగురిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు విఠల్ రాంజీ హోండాలె, శివాజీ పరసరామ్ బింగాలెలను హయ త్‌నగర్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించారు. నింది తులు హన్విక ఆర్గానిక్ ఇన్నొవేషన్స్ ప్రై.లి. కంపెనీ ఉద్యో గులను, క్లయింట్లనూ, పోలీసుల దర్యాప్తునూ తప్పుదోవ పట్టించేలా వ్యవహరించినట్లు విచారణలో తేలింది. ఇద్దరు నిందితులనూ రిమాండుకు తరలించారు.


శివాజీ పరసరామ్ బింగాలె